నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
13 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

- మూడు రోజుల పండుగ..
- సంస్కృతి సాంప్రదాయాల కలయిక
- అనుబంధం, ఆరోగ్యం, ఆహ్లాదం.. ఈ పండుగ ప్రాశస్త్యం

## తెలుగు లోగిళ్ల కాంతి
# సంక్రాంతి

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్**

తెలుగువారు నిర్వహించుకొనే ప్రతి పండుగకు ప్రత్యేక ప్రాశస్త్యం ఉంటుంది. సంక్రాంతి పండుగలో కళారూపాలు సంస్కృతి, సాంప్రదాయలకు నిలువుటద్దాలు, వంటలకు సైతం ఆరోగ్య సూత్రాల లీనమైన పండుగ ఇది. సంక్రాంతిపండుగ మూడురోజుల విశిష్టతలో భాగంగా కళారూపాలైన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుని చిడతల సవ్వడిలో వీనుల విందైన హరినామస్మరణ, ఆటల పోటీలు, కోడిపందాలు విశేషమైనవి.అందులే సకలజనుల కాంతి.. సంక్రాంతి, తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాల ఉజ్వల కాంతి.. సంక్రాంతి





**ధనుర్మాసం ప్రారంభైనినాటి నుండి..**

డిసెంబర్ ద్వితీయార్థం ప్రారంభం కాగానే సూర్యుడు ధనుర్మానంలో ప్రవేశిస్తాడు. దీనినే ధనుస్సంక్రమణం అంటారు. ఈ మాసం ప్రారంభాన్నే హరిదాసులు నెలపట్టడం ప్రారంభిస్తారు. హరిదాసులు, జంగమదేవరలు, గంగిరెద్దుల వారు, బుడబుక్కలవారు, పగటి వేషగాళ్లు నెల రోజులపాటు తమ కళారూపాలను ప్రదర్శిస్తూ గ్రామస్తులు వారుదానంచేసిన ధాన్యం, వస్త్రాలు స్వీకరిస్తారు.

**మాయమై పోతున్నదమ్మ.. హరినామ స్మరణుడు**

దాస సాంప్రదాయం నుంచి వచ్చిన వారు హరిదాసులు.సాక్షాత్తు ఆ శ్రీహరికి దాసులు. ధనుర్మాసంలో నెలపట్టిన రోజు నుంచి ఉదయాన్నే చన్నీటి స్నానం చేసి, కలశాన్ని నెత్తిన ధరించి, తంబుర బుజాన వేసుకొని, మరో చేతితో చిడతలు వాయిస్తూ.. వల్లెల్లో వర్యటిస్తారు.. మంచు తెరలను చీల్చుకుంటూ, ఆడవడుచుల రంగవల్లులను దాటుకొంటూ హరిలో రంగ హరి.. హరినామమే కడు ఆనందమయము అంటూ హరినామస్మరణ చేసుకొంటూ ముందుకు సాగి భక్తులు కలసంలో వేసేధాన్యం, బియ్యం, దక్షిణ స్వీకరించి ముందుకు సాగుతుంటారు. నెల రోజుల పాటు కఠినమైన నియమాలు ఆచరించి నిత్యం హరినామస్మరణతో రడిపి సంక్రాంతి పండుగ రోజు వరకే సంకీర్తన సేవచేస్తారు. రానురాను హరిదాసుల సాంప్రదాయం కనుమరుగవుతోంది.

**గంగిరెద్దుల కళా రూపం.**

ఈ పండుగలో హరిదాసుల తర్వాత ప్రాముఖ్యత సంతరించుకున్న వారు గంగిరెద్దుల వారు. గంగిరెద్దుల మేళం పురాతనమైనది. గంగిరెద్దులనాడించేవారు దీనినే వృత్తిగా స్వీకరించేవారు. వీరు గంగిరెద్దును సాక్షాత్తు శివుని వద్దఉండే నందిగానే భావిస్తారు. భక్తులు ప్రసాదించే బసవన్న అంటే వీరికి భయం, భక్తి, గౌరవం.. ముందు గంగిరెద్దు తిన్న తర్వాతే వీరు

మిగతా 3వ పేజీలో












## సచివాలయ ఉద్యోగులు 2 విభాగాలుగా పునర్విభజన ..!

**కీలక నిర్ణయం తీసుకున్న సర్కార్**
**రేషనలైజేషన్ ద్వారా ఉద్యోగుల సర్దుబాటు**
**5 కి.మీ దూరంలో సచివాలయం ఉండేలా ప్లాన్**
**అన్ని విభాగాల సిబ్బంది ఉండేలా సర్దుబాటు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను మార్పులు చేసేందుకు సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ వ్యవస్థను రెండు విభాగాలుగా విభజించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు గ్రామాలు ఎక్కువగా ఉండి సచివాలయాలు తక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. రెండు సచివాలయాలు మధ్య దూరం ఐదు కి మీ. ఉంటే మంచిదనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేశారు. పని ఆధారంగా అన్ని విభాగాల సిబ్బంది సచివాలయంలో ఉండేటట్లు చూడాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. కొన్నిచోట్ల సచివాలయంలో 11 మంది, మరికొన్ని సచివాలయాల్లో 5 మంది సిబ్బంది ఉన్నట్లు గుర్తించారు. సచివాలయంలో ఉన్న ఈ అసమానతలని తొలగించాలని ప్రభుత్వం భావిస్తుంది. జనాభా ప్రాతిపదికన ప్రతి సచివాలయాన్ని పటిష్ట వంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సచివాలయానికి మధ్యరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగుల రేషనలైజేషన్ చేయాలని కూటమి ప్రభుత్వం తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. దీంతోపాటు అన్ని గ్రామాల్లో దగ్గరగా ఉండేలా సచివాలయాలలో ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం గమనించిన అంశాలను ప్రస్తావిస్తోంది కొన్ని చోట్ల ఎక్కువగా, కొన్ని చోట్ల తక్కువగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నట్లు గుర్తించింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే నివేదికను కూడా ఆయా జిల్లాల నుంచి తెప్పించుకుంది. దీనిపై కసరత్తు చేస్తోంది. ముందుగా గ్రామ వార్డు సచివాలయంలో రేషన్లైజేషన్ ద్వారా ఉద్యోగులను సర్దుబాటు చేసేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పని చేస్తున్నారు. ప్రతి సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన11 మంది ఉద్యోగులను నియమించారు. దీని ప్రకారం చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పని చేస్తున్నాయి. దీనివల్ల కొన్ని శాఖల ఉద్యోగులు సచివాలయంలో లేకపోవడం వల్ల పనులు కుంటుపడుతున్నట్లు అధికారులు గ్రహించారు. ఈ తరుణంలో సచివాలయ ఉద్యోగులను రెండు విభాగాలుగా విభజించి పని బాధ్యతలు

మిగతా 3వ పేజీలో

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** పెదకాకాని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## దశధర్మ కర్మల్లో పాల్గొన్న అంబటి



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పల పాడు గ్రామంలో పెరుమాళ్ళ మరియదాసు దశదినకర్మల్లో ఆదివారం పొన్నూరు నియోజ కవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వ యకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కూటమి నాయకులు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు గ్రామం నందు గుండ్లపాడు పురగిరి క్షత్రియ క్రికెట్ టోర్నమెంట్ను గుండ్లపాడు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు మరియు పలువురు కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఆటల ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. పండుగ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమన్నారు.

## కృష్ణా నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** సీతానగరం ప్రకాశం బ్యారేజ్ 13వ కానా వద్ద కృష్ణా నదిలో గుర్తుతె లియని మృతదేహాన్ని తాడేపల్లి పోలీసులు ఆదివారం కను గొన్నారు. నీటిపై తేలియాడు తున్న మృతదేహాన్ని వెలికి తీసి మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని పూర్తి వివరాలు తెలియ రాలేదు. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ షేక్ జబీన్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా దుగ్గిరాల మండల ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ,అభిమానులకు దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్. శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు ఆయురారోగ్యములు, సుఖసంతోషాలు పాడిపంటలను ప్రసాదించాలని ,భగవంతుని ఆశీస్సులు అన్నివేళలా అందరికీ ఉండాలని కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండగ నుఅంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఎంపీపీ షేక్ జబీన్ కోరారు.

# పెదవడ్లపూడిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** బాల్యంలో కల్మషం లేని మనసు... దిగులు, చింతా లేని జీవితం... అల్లరి చేష్టలతో విద్యను అభ్యసించి జీవన పోరాటంలో తలోదారై వారి వారి వృత్తులు, కుటుంబాలతో తలమునకలైన నాటి పూర్వ విద్యార్థులు నాలుగు దశాబ్దాల తర్వాత మరోసారి చదువుల తల్లి ఒడిలో కలిశారు. చిన్ననాటి మధురస్మృతులను గుర్తు చేసుకొని ఆనందోత్స వాలతో గడిపారు. ఆదివారం మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్ లో రేవేంద్రపాడు జడ్పీ హైస్కూల్లో 1983- 84 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. సమ్మేళనానికి 140 మంది

### మధుర స్మృతులను నెమరు వేసుకున్న విద్యార్థులు

పూర్వ విద్యార్థులకు గాను వందమంది విద్యార్థులు హాజరయ్యారు. 41 సంవత్సరాలలో 20 మంది పూర్వ విద్యార్థులు వివిధ కారణాలతో మృతి చెందారు. తొలుత సమ్మేళనంలో తమతో ఆటపాటలతో విద్యను అభ్యసించి గతించిన చిన్ననాటి స్నేహితులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం తోటలో వివిధ ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్, ఏకపాత్రాభినయం వంటి వివిధ సాంస్కృతి కార్యక్రమాలు తోటి మిత్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం వారు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులందరిని 41 సంవత్సరాల తర్వాత రెండోసారి కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తోటి మిత్రులకు కష్టం వచ్చినా, నష్టం వచ్చినా ఒకరిని ఒకరు పలకరించుకుంటూ... కలుసుకుంటూ.... పాలుపంచుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో సమాజంలో పలు సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు భావన శ్రీనివాసరావు, లోకం దుర్గారావు, ముత్తవరపు హైమావతి, మన్నవ అప్పారావు, గిరిజ, ప్రియతమ్, ఉల్లంగి శ్రీనివాసరావు, కంచకర్ల దుర్గారావు, బి స్టాలిన్, రాజారావు, హవల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ఆటలపోటీలు ప్రారంభం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల వన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం దుగ్గిరాలలో ఆటలపోటీలు ప్రారంభమ య్యాయి. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా సిసిఎల్ చైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు .అతిథిగా పాల్గొన్న సీసీఎల్ చైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్‌కు అతిథులు స్వాగతం పలకగా పోటీలకు సంబంధించి రిబ్బన్ కట్ చేసి క్రికెట్ వాలీబాల్ క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని. టాస్‌ను వేసి క్రీడలను క్రీడలను ప్రారంభించి వీక్షించారు. అదేవిధంగా వాలీబాల్ పోటీలు. పోటీలకు సంబంధించి వాలీబాల్ వేసి విద్యార్థుల.ను ఉత్సాహపరిచారు. రెండు రోజులు పాటు జరిగే ఈ సంబరాల్లో తొలి రోజు మండల స్థాయిలో జరిగే ఈ క్రీడలకు వివిధ పాఠశాల నుంచి విద్యార్థులు హాజరుకాక చిత్రలేఖన, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మొత్తం క్రీడలకు 30 జట్లు హాజరయ్యారు. భోగి రోజు 13న రైలుపేట బోస్ బొమ్మ సెంటర్ వద్ద భోగి మంటలు కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు కీర్తనలు ,నిర్వహించిన అనంతరం కాలి నడకన ర్యాలీగా డిగ్రీ కళాశాల ప్రాంగణానికి చేరుకుని అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగవల్లులు , వంటలు పోటీలు గంగిరెద్దులు, విన్యాసాల వంటివి నిర్వహిస్తున్నట్లు దోస్త్ సభ్యులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నగదు బహుమ తులను అందించనున్నారు. ఈ కార్యక్రమానికి దుగ్గిరాల సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకట రవి దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ ,ఎంపీపీ షేక్ జబీన్ సర్పంచి బి. ఖుషి భాయి, సిహెచ్ శ్రీనివాసరావు ,రాష్ట్ర వాణిజ్య విభాగం, ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,దోస్త్ సభ్యులు జంపాల సుబ్బారావు , వల్లూరు నరసింహారావు, గద్దే వాసు, కొండపల్లి రవీంద్ర, కొత్త గిరిధర్, ఎద్దు ప్రసాద్, హర్ష, చిరంజీవి, రవి, జున్ను ఖాన్, బాబురావు శంకర్ నాయక్, ప్రభాకర్, శశి, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు మహిళలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద 162వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ పరిధి ఇప్పటం ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రహానికి ఆదివారం భారతీయ జనతా పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా సెక్రెటరీ బుర్దంటి రవి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు అమ్మయ్య చౌదరిలు మాట్లాడుతూ... నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాల న్నారు. స్వామివివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. యువత చేతుల్లోనే దేశభవిష్యత్తు ఆధారపడి ఉందని, యువతీ, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శంవం తంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు మారెళ్ళ సాంబశివరావు, గంగా భ్రమరాంబ స్వామి దేవస్థానం మాజీ సభ్యులు కొల్లి



బాబురావు తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరిలో...**

ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం ఉన్న యువకులు ఈ దేశానికి అవసరం అంటూ యువతలో అంతర్గత శక్తిని తన ప్రబోధాల ద్వారా ప్రపంచానికి తెలియజేసిన స్వామి వివేకానంద 162 వ జయంతిని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో నగరంలోని వడ్లపూడి సెంటర్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి ఏబీవీపీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.

# ఇతరులకు ఏం సాయం చేసినా ఆ మంచే తిరిగి వస్తుంది: చీఫ్ విప్ జీవీ






- శ్రీ కాకతీయ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ
- పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** మనం ఇతరులకు ఏం సాయం చేసినా ఆ మంచే తిరిగి వస్తుందని, భగవంతుడు కూడా మేలు చేస్తాడనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తనకు చిన్నప్పటి నుంచీ పెద్దలు, కుటుంబ సభ్యులు నేర్పింది కూడా అదే అన్నారు. ఆ స్ఫూర్తితోనే 15 రాష్ట్రాల్లో వ్యాపారాలున్నా జన్మభూమి రుణం తీర్చుకోవడానికి పల్నాడు, వినుకొండను అభివృద్ధి చేయాలని రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఆదివారం గుంటూరు జేకేసీ కాలేజ్ రోడ్డులోని కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్‌లో శ్రీ కాకతీయ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ తన సంపాదన లో కొంత పేద విద్యార్థుల చదువుకు ఇవ్వాలని విద్యార్థిగా ఉన్నప్పుడే నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, వారూ 10 మందికి సేవ చేయాలన్నదే ఆకాంక్ష అని తెలిపారు. పాఠ్య పుస్తకాలకు అదనంగా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలకు సంబంధించిన వాటినీ చదవాలన్నారు. నేర్చుకున్న వాటిని జీవితంలో ఆచరించాలని, మంచిని ఆచరిస్తే విజయం వెతుక్కుంటూ వస్తుందన్నారు. పక్కవారు సంతోషంగా ఉంటే, డబ్బు సంపాదిస్తుంటే ఈర్ష్యపడకూడదని సూచించారు. తల్లిదండ్రులను పూజించడం, పెద్దలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులను గౌరవించడం..ఎవరితో పనిచేసినా అందరితో సత్సంబంధాలు కొనసాగించడం అవసరమన్నారు. పేద విద్యార్థులకు సేవ చేస్తున్న శ్రీ కాకతీయ విద్యార్థి సంక్షేమసంఘాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు. ఏటా తన వంతుగా రూ.లక్ష అందిస్తానని చెప్పానని, వచ్చే సంవత్సరం శివశక్తి ఫౌండేషన్ ద్వారా రూ.5 లక్షల అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.









# తెలుగు లోగిళ్ల కాంతి... సంక్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

భుజించేవారు. కొమ్ములకు గంటలు, కాళ్లకు గజ్జలు, మెడలో పూలదండలు, మూపురానికి రంగు తాళ్లు, బొంతలు, దుప్పట్లు, కప్పి సుందరంగా అలంకరిస్తారు. గంగిరెద్దుతో విన్యాసాలు చేయిస్తూ.. ప్రభువు గారికి దండంపెట్టు.. పాదంవంచి భక్తిని చాటూ... పట్టుశాలువా కప్పేదరంటూ.. డూడూ బసవన్నా.. అంటూ నన్నాయితో పాటలు పాడి ఆకర్షిస్తారు. దక్షిణను స్వీకరిస్తారు. కళారూపాలపై ఆధారపడి సంక్రాంతి సమయంలో కనిపించే వారిలో బుడబుక్కల వారు. కాటిపాపాలు, బుడగ జంగాలు, జంగమసాయిలు, జంగమదేవరలు, వీరితోపాటు స్థానికంగా పగటి వేషగాళ్లు సందడి చేస్తారు. సంకురాత్రికి నిండుతనాన్ని తెస్తారు.

**పండి వంటలు.. వాటి ప్రాశస్త్యం..**

కొత్త పంట ఇంటికి వచ్చిన తర్వాత సంక్రాంతికి అరిసెలు చేయని కుటుంబం ఉండదంటే అతిశయోక్తి కాదేమో. కొత్తబియ్యాన్ని ఒక రోజు నానెబెట్టి.. ఆడపడుచులు, అల్లుళ్లతో రోకటిపోటు వేయించి పిండి చేసి, కొత్తబెల్లం పాకంతో, నెయ్యి నువ్వులు, యాలుకులు వేసి చేసే అరెసెలు ఆంధ్రుల ఆరాధ్యపిండి వంటకం. అరిసెలు చేయడంలో ఉన్న ప్రాశస్త్యం.. కొత్తబియ్యంలో శక్తిని, పుష్టిని ఇచ్చే పిండిపదార్థం, బెల్లంలో ఇనుము, గ్లూకోజ్, ఖనిజాలు, నువ్వులలో పోషక పదార్థాలు ఉంటాయి.అరిసెలు తర్వాత నజ్జబూరెలు పిల్లలు, పెద్దలు తినే పోషక విలువలు కలిగిన పిండి వంటిది. సజ్జలలో పిండిపదార్థం, బెల్లంలో ఇనుము శరీరానికి అవరసరమైనవి. అలాగే గారెలు, పప్పు ఉండలు, చకోడీలు, చక్రాలు, నువ్వుండలు, బొబ్బట్లు, పాలతాళికలు, పులగం, బెల్లంపొంగలి, నగ్గుబియ్యం పాయం సంక్రాంతికి వండే వంటలలో ప్రధానమైనవి.. ప్రాశస్త్యం కలిగినవి. పండుగ రోజులలో ప్రతి ఇల్లు ఘుమఘుమలాడ "పోతుంది.

**రంగవల్లులు..**

ధనుర్మాసం మొదలైన నాటినుండి తెలుగింటి లోగిళ్లు ఉదయాన్నే పేడనీళ్లతో కళ్ళాని చల్లి, ముగ్గులు వేసి రంగులు పూసి గొబ్బెమ్మలు పెట్టి దివ్యంగా అలంకరిస్తారు. చుక్కల ముగ్గులు, గీతల ముగ్గులు ప్రతి ఇంటా రూపుదిద్దుకొంటాయి. ఈ కళ్ళాపి వల్లన వాతావరణంలో ఉన్న రోగకారక క్రిములు చనిపోతాయి. పశువులపేట యాంటి బయాటిక్‌గా వాతా వరణంలో పనిచేస్తుంది. మహిళలు ముగ్గులు వేయడం వల్లన మహిళలు తెల్లవారు జామున లేవడం, ముగ్గులలో లీనమవడం వల్ల ఏకాగ్రత, శారీరక శ్రమతో వ్యాయాయం, సునిశిత దృష్టి ఏర్పడుతుంది. ముగ్గులలో కనుమరోజు చేసే రథం ముగ్గు సాంప్రదాయం. సంకురుణ్ణి ముగ్గుద్వారా గీత గీసుకొంటూ వెళ్లి ప్రక్కింటి వారి ముగ్గులలో కలుపుతుంటారు.

**కోడి పందేలు.. ఆటలు..**

పల్నాటి యుద్ధం, బొబ్బిలియుద్ధంలో కోడి పందేలకు ఉన్న ప్రాశస్త్యం మనకు తెలిసిందే. పల్నాటి నాగమ్మ పేరు వింటే గుర్తుకు వచ్చేది ముందుగా కోడిపందేలు మాత్రమే. ఈ విధంగా కోడి పందాలు సంక్రాంతికి ఆటవిడుపుగా నిలిచింది. నాడు రాజ్యాలు ఫణంగా పెట్టి ఆడితే ప్రస్తుతం ఆస్తులు సైతం ఈ వందెలలో పోగొట్టు కుంటున్న సంగతి తెలిసిందే. రసవత్తరంగా సాగే పోటీలలో ఓడిన వుంజు పందెందారులకు ఆహారంగా మారుతుం ది. దీనికోసం రోజుల తరబడికోళ్లకు పోషణ శిక్షణ ఇస్తుంటారు. కోడి పందేల తర్వాత చెప్పుకోదగిన వాటిలో ఎడ్ల పందాలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తుంటారు. ఆహ్లాదకరంగా నిర్వహిస్తుంటారు. ఇక చిన్నపిల్లల ఆటలలో గాలిపటాలు, బొంగరాలు చెప్పుకోదగినవి. పిల్లలతో కలిసి పతంగులు ఎగర వేయడం కుటుంబం అంతా సంతోషంగా గడపడానికే మరి. పిల్లలు,పెద్దలకు,అన్ని వర్గాలు ఈ పండుగలో భాగస్వామ్యం అవుతారు కాబట్టే సంక్రాంతి..సకల జనుల కాంతి.

# సచివాలయ ఉద్యోగులు 2 విభాగాలుగా పునర్విభజన..!

(మొదటిపేజీ తరువాయి)

అప్పగించాలని ప్రభుత్వం తలపోస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. ఇందులో భాగంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. తాజా సమాచారం ప్రకారం టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు.

**ఉద్యోగుల విభజన ఎలా ఉంటుందంటే.**

2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలను ఒక ప్రణాళికాబద్ధంగా రేషనలైజేషన్ చేయాలని ఆలోచన చేస్తున్నారు. 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షలో అధికారులు దీనిపై సమగ్రంగా వివరించినట్లు తెలుస్తోంది.

**సెక్రటేరియట్ పరిధి 5కి.మీ.కు పెంపు**

అధికారుల సూచనలు విన్న తర్వాత సీఎం కొన్ని అంశాలను ప్రస్తావించారు దీని ప్రకారం ప్రతి సచివాలయంలో ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీపరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని చెప్పారు. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం తెలిపారు. ఏజెన్సీల్లో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలన్నారు.

**యాస్పిరేషనల్ సెక్రటరీలుగా...**

గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మందే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్త విధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమల్లోకి వస్తే 15 వేల మంది సెక్రటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు.

**రియల్‌టైమ్ గవర్నెన్స్ కార్యాలయాలు**

ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే పక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాలు రియల్టైమ్ గవర్నెన్స్ కార్యాలయాలుగా పని చేయాలని సిఎం సూచించారు. సచివాలయాల పనితీరు అంచనా వేసి వారికి తగిన విధంగా బహుమతి ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వార్డు పరిపాలనా కార్యదర్శి సచివాలయ విభాగానికి అధిపతిగా ఉంటారు. సచివాలయాలు నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ అభివృద్ధి, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి, విలువ జోడింపు వంటి వాటికి కేంద్రంగా ఉండాలన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల ద్వారా కార్యనిర్వాహకులకు సాంకేతిక శిక్షణ అందించాలన్నారు. జనవరి 20, 2025 నాటికి గృహాలన్నీ జియో-ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించవద్దని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సర్టిఫికెట్లపై ప్రభుత్వ లోగో మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు. పిల్లలందరికీ ఆధార్ జారీ ప్రక్రియ ఫిబ్రవరి 15, 2025 నాటికి పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వ్యక్తుల గురించి సర్వే చేయాలని సూచించారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** నగరంలోని బాపనయ్య నగర్ లో టీడీపీ నాయకులు తోట కరుణ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలకు 82 మంది మహిళలు హాజరై రంగురంగుల ముగ్గుల వేశారు. స్నేహ మహిళ మండలి అధ్యక్షురాలు వల్లభనేని వాణి, డాక్టర్ పీ గిరిజ జడ్జిలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవ సభకు కరుణ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, తెలుగు మహిళా నాయకురాలు వూట్ల దుర్గా మల్లేశ్వరి హాజరయ్యారు. గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగవుతున్న సంస్కృతి, సాంప్రదాయాలు ఇలాంటి కార్యక్రమాల వలన నేటి యువతరం తెలుసుకొని ఆచరించడానికి ఉపయోగపడతాయన్నారు. నిర్వాహకులు కరుణ కుమార్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కొమ్మారెడ్డి నాని, దిడ్ల సత్యానందం, టీడీపీ నాయకులు కోలా శ్రీనివాసరావు, క్రాంతి, కే రాఘవులు, బూసి గోవిందరాజు, తోట నాగమణి, మాధవి, పద్మ, వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 6 గంటల నుండే జిఎంసిలో సంక్రాంతి సంబరాలు

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్ సంక్రాంతి సంబరాల్లో రెండో రోజు (సోమవారం, 13వ తేదీ) ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు విఐపిలకు పూర్ణకుంభ స్వాగతం, సన్నాయి మేళం, భోగి మంటలు, గంగిరెడ్డుల విన్యాసాలు, హరిదాసుల ఆటపాటలు, ఫుడ్ స్టాల్స్ ప్రారంభం, చిన్నారులకు భోగి పళ్లు, తాడులాగుట, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలు జరుగుతాయని, సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు డప్పు వాయిద్యం, తంబోలా, సాంప్రదాయ వస్త్ర పోటీలు (మహిళలు, చిన్న పిల్లలకు), చెక్క భజన, కూచిపూడి, ఫోక్ డ్యాన్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### డయల్ యువర్ కమిషనర్ రద్దు

ఈనెల 13న భోగి పండుగ సెలవు సందర్భంగా జిఎంసిలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్) కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు అంశాన్నిగమనించి సహకరించాలని కోరారు.

## రూ.4. 50 లక్షల ఎల్వోసీ చెక్కు అందజేత

**మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధితుని కుటుంబ సభ్యులు**



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న దామర్ల దుర్గా మహేశ్వరరావుకు మంత్రి నారా లోకేష్ సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.4 లక్షల 50 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరు చేయించారు. నగరంలోని షరాఫ్ బజార్‌కు చెందిన దామర్ల దుర్గా మహేశ్వరరావు అనారోగ్యానికి గురై మంగళగిరి ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంత్రి నారా లోకేష్ కు అర్జీ పెట్టుకోగా వెంటనే స్పందించిన ఆయన సీఎంఆర్ఎఫ్ అధికారులతో మాట్లాడి రూ.4 లక్షల 50 వేల ఎల్వోసీ మంజూరు చేయించారు. ఆ ఎల్వోసీ పత్రాన్ని టీడీపీ నాయకులు ఆదివారం బాధితుడి ఇంటికి వెళ్లి అందజేశారు. ఆపదలో ఆదుకున్న మంత్రి నారా లోకేష్‌కు దుర్గమహేశ్వరరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 30వ వార్డు అధ్యక్షులు భైరబోయిన శివశంకర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, పట్టణ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాస్, టిడిపి నాయకులు వల్లభనేని భార్గవ్, కాకర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 31న విజ్ఞాన్స్ వర్సిటీలో బాల మహోత్సవ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని జనవరి 31 నుంచి రెండు రోజుల పాటు ఏర్పాటు చేస్తున్నామని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ఆదివారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే చిన్నారుల పండుగ "విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కే25" పోస్టర్లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ చిన్నారులకు సంబంధించిన భారీ యువజనోత్స వాలకు వేదిక కాబోతోందన్నారు. మరిన్ని వివరాలకు www.vignan.ac.in/balamahotsav వెబ్‌సైట్‌ను సందర్శించి కూడా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు విజ్ఞాన్ బాల మహోత్సవ్ వేదికగా నిలిస్తుందన్నారు.

**50కు పైగా ఈవెంట్ల నిర్వహణ**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు తొలిసారిగా నిర్వహిస్తున్న బాల మహోత్సవ్‌లో జూనియర్స్ ( 5 నుంచి 7 వ తరగతి), సీనియర్స్ (8 నుంచి 10వ తరగతి ) విద్యార్థులకు మొత్తం 50కు పైగా ఈవెంట్లను నిర్వహించనున్నారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ ఫీట్‌లో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖో%-%ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే నిర్వహిస్తామన్నారు. చిన్నారి బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే పోటీలు ఉంటాయన్నారు. వీటితో పాటు మ్యూజిక్ ( క్లాసికల్ సింగింగ్ సోలో, సింగింగ్ ఐడల్-లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్, ఇన్స్ట్రుమెంట్ సోలో), డాన్స్ ( క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్ గ్రూప్), లిటరరీ ( ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, జనరల్ క్విజ్, ఎలక్యూషన్), ఫైన్ ఆర్ట్స్ ( స్పాట్ పేయింటింగ్, క్లే మోడల్లింగ్) పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, వారి సత్తాను పెంపొందించుకు నేందుకు విజ్ఞాన్ బాల మహోత్సవ్ ఓ చక్కని వేదిక అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## నూజెండ్ల మండల ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు




నూజెండ్ల మేజర్ న్యూస్ : నూజెండ్ల మండల ప్రజలకు అయినవోలు ఎస్సై బి కృష్ణారావు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని, మండల ప్రజలందరికీ శాంతి, సామరస్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. అలాగే రోడ్డు ప్రమాదాలు అగ్నిప్రమాదాలు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎస్ఐ తెలిపారు.ఎక్కడైనా కోడిపందాలు పేకాట లాంటి ఆ సాంఘిక కార్యకలాపాల గురించి తమకు సమాచారం అందించి ప్రజలు సహకరించాల్సదిగా కోరారు.

# ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం

- **భవిష్యత్తులో ఐపీఎల్ కు ఏపీ నుంచి 25 మంది క్రీడాకారుల ఎంపికకు కృషి**
- **అమరావతిలో త్వరలోనే మరో క్రికెట్ స్టేడియం నిర్మాణం**
- **ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్**
- **మంగళగిరిలో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఏపీని క్రీడాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినాని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ పరిధి నవులూరు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ప్రీమియర్ లీగ్, సిజన్-3 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రికెట్ పోటీలను ఎంపీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ ప్రారంభించారు. తొలుత ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకోని అనంతరం బ్యాటింగ్ చేపట్టి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మంగళగిరి ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటి లీగ్ అన్నారు. మంగళగిరిలో నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ ప్రీమియర్ లీగ్‌ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జనవరి 23వ తేదీన ఈ ప్రీమియర్ లీగ్ ముగియనుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల టీమ్‌లు ఈ లీగ్ కు రావడం జరిగిందని, విజేతలకు, రన్నర్ లకు 23వ తేదీన ప్రైజ్ మనీతో పాటు కప్ అందించడం జరుగుతుందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున యువ క్రీడాకారులకు అవసరమైన గ్రౌండ్ లు, అకాడమీలు ప్రారంభించడం జరుగుతుందని, ఇప్పటికే విజయనగరం అకాడమీని ఈనెల చివరి నాటికి ప్రారంభిస్తామని తెలిపారు. అనంతపురంలో మహిళా అకాడమీని కూడా ఈనెల చివరిలో ప్రారంభించడానికి కృషిచేస్తున్నామన్నారు. విశాఖలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని రూ.50 కోట్లతో ఆధునీకరిస్తున్నామని, మార్చి నాటికి పనులు పూర్తి చేసి ఐపీఎల్ మ్యాచ్ లు విశాఖలో జరిగే విధంగా కృషిచేస్తున్నామని చెప్పారు. నవులూరు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అమరావతిలో నూతన స్టేడియం నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని, త్వరలోనే అతి భారీ స్టేడియం నిర్మించబోతున్నట్లు తెలిపారు. యువ క్రీడాకారులు స్వీయ క్రమశిక్షణ అలవర్చుకోవాలని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రినారా లోకేష్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఒక మ్యాచ్ లో ఓడిపోయామని నిరుత్సాహ పడొద్దని, మంగళగిరిలో 2019 ఎన్నికల్లో ఓడిపోయిన నారా లోకేష్ మళ్లీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారని గుర్తు చేశారు. క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలను ఏసీఏ తరపున ఏర్పాటుచేస్తామని, త్వరలోనే నవులూరు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని పూర్తిగా సిద్ధం చేస్తామన్నారు. ఐపీఎల్ కు ఏపీ నుంచి 25 మంది ఎంపికయ్యేలా కృషిచేస్తున్నామని, ఇప్పటికే ఆరుగురు ఎంపికయ్యారని తెలిపారు. క్రికెట్ క్రీడాకారులు ఇటీవల ఆస్ట్రేలియాపై సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు కందుల నాగార్జున, పర్వత మధు సుధన్, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, గోసాల రాఘవ, కొత్త పల్లి శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, జొన్నాదుల బాలకృష్ణ, సంకా బాలాజీ గుప్తా, చావలి ఉల్లయ్య, తోట పవన్, దిండ్ల సంత్యానందం, దేవరపల్లి మహేష్(చంటి) మద్దిరాల రమేష్ బాబు, తురకా వీరశేఖర్, యలమంచిలి పద్మజ, కాటబత్తుని నిర్మల, జనసేన నాయకులు చిట్టెం అవినాష్, తిరుమలశెట్టి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : చిల్లపల్లి శ్రీనివాసరావు




**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** క్రీడలతో శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. తాడేపల్లి మండలం ఉండవల్లిలో గత ఆరు రోజులుగా సాగిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. ఫైనల్ మ్యాచ్లో నరసింహ సిసి, ఫ్యాక్టరీ సిసి జట్లు తలపడగా నరసింహ సి సి జట్టు అద్భుత విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఫ్యాక్టరీ సిసి నరసింహ సి సి జట్టుకు బ్యాటింగ్ అప్పగించగా 12 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. అనంతరం 99 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన ఫ్యాక్టరీ సీసీ జట్టు 12 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 66 పరుగులు మాత్రమే చేసింది. నరసింహ సిసి జట్టు 32 పరుగులతో విజయం సాధించి తాడేపల్లి సూపర్ లీగ్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ఛాంపియన్షిప్ గా నిలిచింది. ఈ సందర్భంగా విజేత జట్లకు అదే రోజు సాయంత్రం బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు లు ముఖ్య అతిథులుగా హాజరై విజేత జట్లకు నగదు బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యువతను క్రీడారంగంలో ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో తాడేపల్లి సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన జనసేన నాయకులు జొన్న రాజేష్, టీడీపీ నాయకులు గాదె వినయ్ లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## దుర్గి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి



**దుర్గి మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా దుర్గి మండల ప్రజలకు దుర్గి మండల ఎం పి పి ఏచూరి సునీత సాయి శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల ప్రజల కు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఆయు రారోగ్యాలు, సుఖ సంతోషాలు, పాడి పంటలను ప్రసాదించాలని అ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కోరారు.

## ప్రజలకు భోగీ, సంక్రాంతి శుభకాంక్షలు : మంత్రి అనగాని

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజలంతా సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే లక్ష్యంతో వివిధ వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చేలా సీఎం చంద్రబాబు నాయుడు ఆరు వేల కోట్ల రూపాయలకు పైగా బకాయి నిధులు విడుదల చేశారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రజలకు భోగీ, సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యరాశులు ఇంటికి తరలివచ్చే వేళ జరుపుకునే ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతగా అభివృద్ధి చెందినా సంక్రాంతి పండుగను తమ సొంత గ్రామాలలో జరుపుకునేందుకు పుట్టిన ఊళ్లకు చేరుకోవడం పండగ విశేషం అన్నారు. ప్రతి ఒక్కరు ప్రయాణాలలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబల సమేతంగా బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగను జరపుకోవాలని మంత్రి కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందని మంత్రి అనగాని వెల్లడించారు. గత ఏడాది కంటే అధిక సంఖ్యలో ప్రజలు సొంతూళ్లకు చేరుకుంటున్న తీరు ఇందుకు నిదర్శనం అన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే తమ అధినేత చంద్రబాబు లక్ష్యమని, అందులో భాగంగానే పీ 4 పథకాన్ని అమలుచేయబోతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు.

# స్ఫూర్తి ప్రధాత... వివేకానంద

### ఘనంగా వివేకానంద 162వ జయంతి వేడుకలు





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ప్రపంచ శాంతి, సౌభాగ్యం కోసం స్వామి వివేకానంద కృషి చేశారని స్వామి వివేకానంద చైతన్య భారతి ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు అన్నారు. ఆదివారం సంజన హాస్పటల్ నందు జరిగిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో సభకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.
స్వామి వివేకానంద చైతన్య భారతి అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ ప్రసంగిస్తూ భారతీయ ధర్మం అన్ని మతాలను గౌరవిస్తుందని అంగీకరిస్తుందని అన్ని మతాలు సత్యాలేనని అన్ని మతాలు భగవంతుని చేరుకోవడానికి మార్గాలేనన్నారు. ఆకాశానత పతితం తోయం అనే శ్లోకం ద్వారా వివరించారు. మా మతమే గొప్పది మా మతమే నిలవాలి అనుకునేవారు బావిలో కప్పల వంటి వారిని పేర్కొన్నారు. అన్ని మతాలు సత్యమేననే విశ్వజనీనతను హిందూ ధర్మం ప్రకటిస్తుందని పేర్కొంటూ స్వామీజీ అన్ని ధర్మాల తరఫున మాట్లాడుతూ ఎవరూ మతం మార్చుకునె అవసరం లేదని వివరించారని డా . జి.శ్రీధర్ తెలిపారు. సంస్థ సభ్యులు జె పి ఎస్ శాస్త్రి, శ్రీరామకోటేశ్వరరావు, వెంకటనారాయణ, కొల్లి పర కాశీ విశ్వనాథం, అబ్బూరి సత్యనారాయణ తదితరుల ప్రసంగించారు. అనంతరం తాలుకా సెంటర్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహము వద్దకు శోభాయాత్ర గావెల్లి పుష్పాంజలి సమర్పించారు. సంస్థ సభ్యులు చలువాది చిన సత్యనారాయణ, తొమ్మండ్రు సత్యనారాయణ, దేవరశెట్టి రవికుమార్, వేదాద్రి, రాజేష్, కాపుగంటి రత్తయ్య, అన్నం మురళి, శీలం ఏడుకొండలు,, బాలాజీ, కటకం కృష్ణ, దేవతి ప్రసాద్, దేసు శేఖర్ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు బదరీ నారాయణ, రాంబాబు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలి.**

స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగ స్థానిక ఎస్ బి జి జూనియర్కాలేజిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యారులకు వారిలో నైపుణ్యం లను వెలికితీయడానికి స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కలాశాల చైర్మన్ మాల్లా సుబ్రమణ్యం మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు క్రమ శిక్షణతో కలిగిన విద్యను అభ్యసించి వారు స్వామి వివేకానంద జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియపరచినారు. ఎస్ బి జి ప్రిన్సిపాల్ తిప్పిరెడ్డి శివారెడ్డి, కళాశాల అధ్యాపక బృందం ఈ కార్యక్రమమునకు సహకరించిన విద్యార్థుల తల్లి దండ్రులకు మరియు “వివిధ స్కూల్ యాజమాన్యంలకు ధన్యవాదాలు తెలియపరచినారు.

## నేలకు హరివిల్లులు అద్దిన సంక్రాంతి సంబరాల రంగ వల్లుల పోటీలు





**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం ప్రారంభమైన రంగవల్లుల పోటీలు నేలకు హరివిల్లులను అద్దాయి. ఈ సందర్భంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా, తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను చాటేలా జిఎంసి సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని, అందులో భాగంగా ఆదివారం మహిళామణులు పాల్గొన్న రంగవల్లుల పోటీలు, మెహంది అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయన్నారు. రంగవల్లుల పోటీల్లో 72 మంది పాల్గొన్నారని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ బహుమతులు అందిస్తా మన్నారు. సోమవారం నుండి జరిగే సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతాయని, సంబరాలకు హాజరయ్యే ప్రజలు తెలుగు సంప్రదాయాన్ని చాటే వస్త్రధారణతో రావాలని కోరారు. ఎంఎల్ఏ గల్లా మాధవి మాట్లాడుతూ జిఎంసి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు గుంటూరు నగరానికి సాంప్రదాయకమైన సొబగులు తెచ్చాయన్నారు. రంగవల్లుల పోటీల్లో మహిళలు చాలా ఉత్సహంగా పాల్గొన్నారని, ఇదే ఉత్సాహంతో మరో 3 రోజులపాటు జరిగే సంబరాల్లో పాల్గొనాలని కోరారు. సంబరాల్లో సంక్రాంతికి తెలుగు ప్రజల జీవన విధానం, ఆట పాటలు, సంస్కృతిని నేటి తరానికి తెలిపేలా ఉంటాయన్నారు. అనంతరం రంగవల్లుల పోటీల్లో జి.సురేఖ, పి.సుజాత, టి.భారతిలకు వరుసగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న 6వ తరగతి విద్యార్థిని సుప్రతికి ప్రత్యేక బహుమతి, మరో 5 మందికి కన్సొలేషన్ బహుమతులను కమిషనర్, ఎమ్మెల్యే లు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, నిర్వహణ కమిటి సభ్యులు డి.శ్రీనివాసరావు, విజయలక్ష్మీ, కాశయ్య, నసీర్ అహ్మద్, లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరినీ మనం స్ఫూర్తిగా తీసుకోవాలి

## వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం



**గుంటూరు మేజర్ న్యూస్ :** స్వతంత్ర సమరయోధులు, వడ్డెర జాతి ఆశా దీపం, వెన్ను చూపని వీరుడుగా పేరు ప్రఖ్యాతలుగాంచిన వడ్డే ఓబన్న చరిత్ర పుటలలో కనుమరుగైపోతున్నదని జాతి ప్రజల భావిస్తున్న తరుణంలో ప్రభుత్వం ఒడ్డె ఓబన్న చరిత్రను మళ్లీ వెలుగులోకి తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓవన్న జయంతి ఉత్సవములును అధికారికంగా నిర్వహించేలా జీవోలు జారీ చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వడ్డెర జాతి “రత్నం”గా పిలవబడే ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి వేడుకలను పరిష్కరించుకొని శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని సిద్దార్ద నగర్ లో వైఆర్ కార్యాలయంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చంద్రగిరి ధీరజ్, ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు వైఆర్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఒడ్డే ఓబన్న జయంతి ఉత్సవములు జన్మదిన 11వ తేదీన నిర్వహించుకోవాలని అధికారికంగా ప్రకటించి నందుకు నా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఒడ్డే ఓబన్న స్వాతంత్ర సమ– రయోధులతో కలిసి పోరాటం చేసిన ధీరుదని కొనియాడారు. వడ్డే ఓబన్న లాంటి నాయకు లు మన దేశం కోసం ఎంతో పోరాటం చేసి మనకి స్వాతం త్రాన్ని తీసుకొచ్చారని అన్నారు. దేశం కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని మనందరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవళ్ళ వేలాద్రి, తురక రమేష్, తురక శ్రీకాంత్, వేణు, రవి యాదవ్, 34వ వార్డు ప్రెసిడెంట్ పఠాన్ సైదా ఖాన్, ప్రభు, మహేశ్వర్ రెడ్డి, నాగులు, శంకర, శ్రీనాథ్, భాను, మున్నా, బీసీ సంఘ నాయకులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు ఆరాధ్యుడు : జూపూడి రంగరాజు



**గుంటూరు మేజర్ న్యూస్ :** లాడ్జి సెంటర్ లోని స్వామి వివేకానంద 161 జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూపూడి రంగరాజు విచ్చేసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి స్వామి వారికి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువత కు ఆరాధ్య వ్యక్తి అని వారు చాలా చిన్న వయసులోనే ఎన్నో గొప్ప గొప్ప ఆధ్యాత్మిక విషయాలను తెలుసుకున్నారని వాటిని ఈ సమాజానికి ఉపయోగపడేలాగా గొప్ప గొప్ప వాక్యాలను ఈ దేశానికి అందించడం జరిగిందని ఈ దేశ గొప్పతనాన్ని పరాయి దేశంలో కూడా గొప్పగా మాట్లాడిన వ్యక్తి అని అన్నారు ఇప్పుడున్న యువత స్వామి వివేకానంద జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదివి వారి గురించి ఎన్నో గొప్ప విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు స్వామి వివేకానంద కేవలం 39 సంవత్సరాలు మాత్రమే బ్రతికారని అయినా గాని వారు ఈ దేశం యొక్క గొప్పతనాన్ని, వైభవాన్ని, ప్రజలకు చాటి చెప్పారని అన్నారు.స్వామి వివేకానంద ఏ విధమైన కలలుగన్నారో ఆ కలలను మన ప్రధాని నరేంద్ర మోడీ నెరవేరుస్తున్నారని అన్నారు, అందుకే స్వామి వివేకానంద జయంతి రోజునే అంటే జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం గా జరుపుతున్నారని ఈ యువజన దినోత్సవ వేడుకలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గొప్పగా జరుపుతున్నాయని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నేషనల్ యూత్ దినోత్సవ సందర్భంగా దేశంలోనే అన్ని రాష్ట్రాల జిల్లాల నుంచి చురుకైనా యువకులతో యంగ్ లీడర్ డైలాగ్ కార్యక్రమం ఈ నెల 11,12 న ఢిల్లీలో ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రత్యేకంగా రూపొందించారని వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్న యంగ్ లీడర్లని ఉద్దేశించి ప్రసంగించడం అలాగే ఈ దేశంలోని ఎంతోమంది యువకులను ఈ కార్యక్రమంలో ఒక వేదిక పైకి తీసుకువచ్చి యంగ్ లీడర్ల యొక్క వాయిస్ నీ చాటి చెప్పే గొప్ప కార్యక్రమాన్ని చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పదాధికారి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నేరళ్ళ మాధవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు పద్మనాభం, ఆవుల రాము, జిల్లా కార్యదర్శి ఏలూరు లక్ష్మి, రాష్ట్ర సెల్ కన్వీనర్ బండారుపల్లి రోశయ్య, సురేష్ జైన్ , ప్రతాప్ ప్రసాద్,ఆవుల వెంకటేశ్వర రావు,షేక్ సాంబ శివ రావు,స్టాలిన్, బాబురావు,భజరంగ్ రామకృష్ణ, నరేష్,రావుల రాజశేఖర్, రాజా అజయ్ కృష్ణ,అబ్దుల్ రషీద్,మండల అధ్యక్షులు లక్ష్మణ్,పురుషోత్తం, పవన్, నాగ మల్లీశ్వరి, వి హెచ్ పి చిరుమామిళ్ల గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

## గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యానగర్ మూడో లైన్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ పులి శ్రీనివాసులు ఐఎఎస్ గారు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛంద సేవా సంస్థ సహకారం ఉంటేనే మొక్కల పెంపకం, వాటి పరిరక్షణ సక్రమంగా జరిగి అవి ప్రజలకు ఉపయోగపడతాయని తెలిపారు. గతంలో గుంటూరు జిల్లాలో ఒకేరోజు లక్ష మొక్కలు నాటిన కార్యక్రమం కూడా జరిగిందని తెలియజేశారు. ఉత్సాహంగా మొక్కలు నాటటమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను ఆ వీధి గృహ సభ్యులు తీసుకుని వాటిని జాగ్రత్తగా పరిరక్షించాలని ఆ వీధిలోని గృహస్థులకు తెలియజేశారు. గుంటూరు నగరంలో పచ్చదనం పెంచే కార్యక్రమంలో పాల్గొనే స్వచ్ఛంద సేవా సంస్థలకు మున్సిపల్ కార్పొరేషన్ తరపున అన్ని రకముల సహాయ సహకారములు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో వృక్షాల శాతం కేవలం 30 శాతం మాత్రమే ఉందని దానిని ఇంకా పెంచవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు వీధిలోని గృహస్తులు ఉత్సాహంగా మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ వీధి లో మొక్కల సంరక్షణ కోఆర్డినేటర్ గా సూర్యదేవర కృష్ణ ప్రసాద్ ని ఎంపిక చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ పావులూరి రమేష్ , మానవతా సెక్రెటరీ కే సతీష్ , పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ రత్తయ్య, మానవత పర్యావరణ కమిటీ కన్వీనర్ రత్న రావు, వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, ట్రెజరర్ సాయిరాం, డైరెక్టర్ ఉప్పల సాంబశివ రావు, హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ నాగశివరావు, రేట్ పెయిర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి , ప్రముఖ సైకాలజీ నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, మానవతా సెక్రెటరీ సాయిరాం, శివాజీ, జాయింట్ సెక్రెటరీ లక్ష్మీ సామ్రాజ్యం కే ఆనంద్, కే ఉమామహేశ్వర, గోరంట్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శాంతి సువార్త పండుగలు



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రపంచ శాంతి కోరుతూ జీసస్ గాస్పెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 17వ తేదీ వరకు శాంతి సువార్త పండుగలు నగరంలోని తెనాలి బైపాస్ ఫ్లైఓవర్ డౌన్ అందె చంటి ప్లాట్స్ ఆవరణలో నిర్వహించ నున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు రెవ బిషప్ ఆర్ మోషే బాబు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాంతి సువార్త పండుగల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మోషేబాబు మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా దైవ శాంతి సువార్త సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా నేటి నుంచి ఈ నెల 17వ తేదీ వరకు శాంతి సువార్త పండుగలను నిర్వహించ తలపెట్టామని, కుల, మతాలతో సంబంధం లేకుండా శాంతి సువార్త పండుగల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళగిరి జె జి ఏ డైరెక్టర్ రెవ డాక్టర్ యన్ వసంతరావు మాట్లాడుతూ 13 వ తేదీ నుండి 5 రోజులు పాటు జరిగే ఈ శాంతి సువార్త పండుగలకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 10 వేల మంది విశ్వాసులు పాల్గొంటారని తెలిపారు. సభలకు హాజరయ్యే వారికి వసతి , భోజనం,వాహన సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి సువార్త పండుగ కన్వీనర్ పాస్టర్ రావూరి దేవపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అరిసెలు పంపిణీ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా గంజి రాములు, అంజమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు గంజి వీరాస్వామి పేద ప్రజలకు కుటుంబానికి 30 చొప్పున 100 కుటుంబాలకు అరిసెలు పంపిణీ చేశారు. చిన్నారులకు ప్రోటీన్ కలిగిన తినుబండారాలు అందించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు సిఐడి సిఐ అవ్వారు వెంకట బ్రహ్మం, సత్తనపల్లి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసింహారావు అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా పిండి వంటలు చేసుకోలేని పేదవారికి 30 వేలు ఖర్చు చేసి అరిసెలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు గంజి వీరాస్వామి ఏ కార్యక్రమం చేసినా పేద ప్రజల కొరకే అన్నారు. ఈ కార్యక్రమంలో ఫణిదం సొసైటీ అధ్యక్షులు కట్టా శివ దుర్గారావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మారెళ్ళ స్వామి, విలేకరి జన వారధి చంద్ర, కాకుమాను జోసఫ్ కుమార్, జింక లోకేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## స్వామి వివేకానంద జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



యువతరానికి వివేకానంద జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తినిస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజన్ లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ పట్టాభిపురంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం ఆసియా ఖండంలోనే అతిపెద్ద 2వ కాంస్య విగ్రహము వద్ద 163వ జయంతి సందర్భంగా నివాళులర్పించటం గర్వంగా ఉందని, పట్టాభిపురంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి నా లాంటి వారిలో ఎంతోమందికి స్ఫూర్తిని నింపే విధంగా చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలుపుకుంటున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులు స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవముగా జరుపుకుంటున్నామని, భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు వివేకానంద అని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి కొనియాడారు. నేటి యువత స్వామి వివేకానంద జీవిత చరిత్ర తెలుసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మన ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని, ప్రపంచ దేశాల్లో పరివర్తన తీసుకొచ్చిన భారతీయ శక్తి వివేకానంద అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# "నేటి యువత విద్యతో పాటు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి"







**గుంటూరు మేజర్ న్యూస్ :** నేటి యువత ఉన్నత విద్య, ఉద్యోగాలతో పాటు సామాజిక స్పృహను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ పారిశ్రామికవేత్త ,గ్రీన్ సోల్ పవర్ సిస్టమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జెట్టి శివరాం ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామం శివారులోని కౌండిన్యపురంలో గల కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ ఉపకార వేతన ప్రధానోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు .సభకు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కౌండిన్యఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ. వి.నారాయణ అధ్యక్షత వహించారు .జెట్టి శివరాం ప్రసాద్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎంతో ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన పేద ,మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు కెరీర్ గైడెన్స్ ,పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం ద్వారా సామాజిక పురోభివృద్ధికి దోహదపడటంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఐఏఎస్ అకాడమీలు సహకారం అందించడం ఎంతో అభినందనీయం అన్నారు .ప్రతి ఒక్కరిలో మేధాశక్తి ,తెలివితేటలు ఉంటాయని వారు క్రమశిక్షణతో ,నిరంతర శ్రమతో, అంకితభావంతో కృషి చేస్తే ఏదైనా సాధించగలరన్నారు. మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత తమ అవసరాలకు వినియోగించుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు .సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి పడమటి సుందర్ కుమార్ మాట్లాడుతూ ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నతంగా ఏ రంగంలో ఎదగాలన్న సిన్సియారిటీ, రెగ్యులారిటీ, డెడికేషన్ చాలా ముఖ్యం అన్నారు .యువత విద్యా ఉద్యోగాలతో పాటు ఉన్నత సామాజిక విలువలను అలవర్చుకోవాలన్నారు. పరమత సహనంతో పాటు, విశ్వజనీన సోదర భావం పెంపొందించుకోవాలన్నారు. నేడు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి నిరంతరం సర్వజనుల విద్యపై పోరాటం చేస్తున్న డాక్టర్ఈవీ నారాయణను ఆనాటి నారాయణ గురుతో పోల్చుతూ ఈయనను "వెంకటనారాయణ గురు"గా అభివర్ణించారు .ఆనాటి నారాయణ గురు సామాజిక సమస్యలపై పోరాటం చేస్తే నేడు ఈ వెంకటనారాయణ గురు అవిద్య పై అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. సభలో పాల్గొన్న మరో విశిష్ట అతిథి విశ్రాంత ఐపీఎస్ అధికారి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు ,అనవసర ఫోన్ వినియోగం కు దూరంగా ఉండాలన్నారు .విద్యార్థులు డిగ్రీలు, ఉద్యోగాలు సంపాదించడమే కాకుండా జీవితంలో రాణించేందుకు సమాజాన్ని అర్థం చేసుకునే జ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. సభలో పాల్గొన్న కమర్షియల్ టాక్సెస్ విశ్రాంత ఉన్నత అధికారి వై సత్యనారాయణ మాట్లాడుతూ యువత అభివృద్ధి లో ఐదు" వి "లు విద్య ,వృత్తి, విత్తం (డబ్బు), వికాసం, వితరణ కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. ఉపకార వేతనంగా ఇచ్చేది కొద్దీ ధనమే అయిన అది తులసీదళంతో సమానం అన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ ఈవీ నారాయణ ప్రసంగిస్తూ సమాజంలో పేదరికం ,ఆకలి, అజ్ఞానం తొలగిపోవాలంటే విద్య ఒక్కటే మార్గం అన్నారు. ఆ మార్గాన్ని బలోపేతం చేయడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కారం దొరుకుతుందన్నారు. ఆ లక్ష్యంతోనే కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమీ లను స్థాపించామన్నారు .కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ద్వారా అతి తక్కువ ఫీజులతో ,అత్యున్నత ప్రమాణాలతో అన్ని రకాల పోటీ పరీక్షలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.నేటి యువత సంస్థ సేవల్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు .తొలుత వాకా రాంగోపాల్ గౌడ్ సభకు విచ్చేసిన అతిధులకు, ఆహ్వానితులకు స్వాగతం పలికారు. అనంతరం అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. సభానంతరం అతిధులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించారు . కార్యక్రమంలో వడ్డేగుంట సుబ్బారావు ,డాక్టర్ తాతా సాంబశివరావు, కారంకి లక్ష్మీనారాయణ ,పామర్తి సాంబశివరావు ,బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, చిలకా చంద్రమౌళి ,డాక్టర్ టి సేవ కుమార్ ,బెల్లంకొండ సదాశివ గౌడ ,ఇతర ట్రస్ట్ అండ్ ఐఏఎస్ అకాడమీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్‌ని కలిసిన "సింగంశెట్టి"



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ముక్కెళ్ళ పాడు సర్పంచ్ సింగంశెట్టి వెంకట బాల ప్రసాద్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సంక్రాతి పండుగ సందర్భంగా పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పవన్ సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. జన సైనికులు రాష్ట్రాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. కూటమి పార్టీ నేతలతో కలిసి పనిచేసి ప్రభుత్వానికి, జనసేన పార్టీ కి మంచి పేరు తేవాలని అకాంక్షించారు. పవన్ కళ్యాణ్ ని కలిసిన వారిలో చంద్ర వెంకటేశ్వర్లు, మేదరమెట్ల గిరి, నిమ్మగడ్డ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

సంక్రాంతి శుభాకాంక్షలు..
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకట్‌రెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300

పి.ఆనంద్
వినుకొండ రూరల్ రిపోర్టర్
సెల్ : 8125125239

నాగరాజు
మంగళగిరి టౌన్ రిపోర్టర్
సెల్ : 9032258913

రమేష్
నరసరావుపేట రూరల్ రిపోర్టర్
సెల్ : 7075942600

అక్కిరెడ్డి
నరసరావుపేట మెడికల్ రిపోర్టర్
సెల్ : 9849134987